


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 31 డిసెంబర్ 2025

వైఎస్ఆర్ కడప
పేజీలు - 08


అంతర్ రాష్ట్ర బ్యాగ్ లిఫ్టింగ్

# ముఠా అరెస్ట్

- రూ.75 లక్షల బంగారు, వెండి నగలు స్వాధీనం
- 507 గ్రా. బంగారు ఆభరణాలు, ఒకటిన్నర కిలో వెండి స్వాధీనం
- రూ. 4 లక్షల విలువైన కారు
- రూ. 61,000 నగదు, మొబైల్ ఫోన్లు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన కడప జిల్లా ఎస్.పి




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో బస్సులు, బస్సు స్టాండ్లు, ఆటోలలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకొని బ్యాగ్ లిఫ్టింగ్‌కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను జమ్మలమడుగు డిఎస్పి పర్యవేక్షణలో యర్రగుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి వారి సిబ్బందితో సోమవారం ముద్దనూరు కడప మెయిన్ రోడ్డు వలసపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి భారీగా దొంగలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ మంగళవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మీడియా సమావేశంలో తెలిపారు. ముఠాను పట్టుకొని లోతుగా విచారించగా మొదటి ముఠా సభ్యులు బస్సులు, ఆటోలలో, ప్రయాణికుల కలిసి ప్రయాణిస్తూ ఒకరు టికెట్ తీసు కున్నట్టు నటించడం మరొకరు మాటలతో దృష్టి మళ్లించడం ద్వారా ప్రయాణికులను ఏమర పాటుకు గురిచేసి వారి బ్యాగులో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు, పర్సులు, బాక్సులు, దొంగలిస్తున్నట్లు వెల్లడైందని ..మిగతా 2పేజీలో

నమో : నారాయణ నామస్మరణతో మార్మోగిన

# రామాపురం పుణ్యక్షేత్రం



- తండోపదండాలుగా తరలివచ్చిన భక్తజనం
- కనుల పండుగ వైకుంఠ ఏకాదశి ఉత్సవం
- వ్రతాలు హెూమాలు పూజలతో ఉప్పొంగిన భక్తి పారవస్యం
- పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ

**కమలాపురం, మేజర్‌న్యూస్: నిత్య కళ్యాణం దేవతామూర్తులుగా వెలుగుందుతున్న కమలాపురం మండలం శ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వల్లి దేవసేన ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలిసిన రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు మంగళవారం నాడు కనుల పండువగా జరిగాయి.**

వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి మంగళవారం ఉదయం నుంచి తండోపదండాలుగా భక్తజనం రామాపురం క్షేత్రానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది ఉత్తర ద్వార దర్శనంతో మహా పుణ్య ఫలం లభిస్తుందనే నమ్మకం విశ్వాసంతో భక్తాదులు విరివిగా తరలివచ్చారు వేద పండితులు ఆలయ ప్రధాన పూజారి జగదీష్ శర్మ రామనపల్లె వెంకటేశ్వర శర్మ శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం శ్రీ లక్ష్మీనారాయణ హెూమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు, అనంతరం శ్రీ మోక్ష నారాయణ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీ మహాలక్ష్మి దేవికి విశేష అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. నీల మేఘశ్యామ రూపంలో మహావిష్ణువుకు చేసిన అలంకారం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. నిత్య కళ్యాణమూర్తులకు కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,. ఉత్తర ద్వార దర్శనం భక్తిశ్రద్ధలతో ..మిగతా 2పేజీలో



కలసపాడులో వైభవంగా

# హిందూ సమ్మేళనం




**కలసపాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ (ఆర్ఎస్ఎస్)100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులలో ఉన్న అనైక్యతను, కుల భేదాలను, కుల వివక్షతను పోగొట్టి, సుసంఘటితం చేయడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ప్రతి ఆరు లేక ఏడు పంచాయతీలకు కలిపి ఒకచోట హిందూ సమ్మేళన కార్యక్రమాలు భారీ ఎత్తున జరుగుచున్నవి. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కలసపాడు ప్రాంతం ప్రజలు సుమారు 1500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం లో వక్తలు మాట్లాడుతూ సమాజంలో మార్పుకోసం సామాజిక సమరసత, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రభోదనము, స్వదేశీ జీవన విధానము, పౌర విధులను కలిపి పంచ పరివర్తనను సమాజానికి అర్థం చేయించడం జరుగుతుంది.ప్రజా సంఘాలు. కోలాటం బృంధాలు ..మిగతా 2పేజీలో

యువతను దగా చేసిన

## గత వైసిపి ప్రభుత్వం

ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి

కడప రూరల్ మేజర్‌న్యూస్:



4లో

విశేష అలంకరణలో

## వెంకన్న స్వామి

వేంపల్లె మేజర్‌న్యూస్



7లో

బేకరీల్లో హానికర రంగులు, రసాయనాలు

# వాడితే చర్యలు..!

జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎస్. రామచందర్



**కడప, క్రైం, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వినియోగదారులను ఆకర్షించేలా.. బేకరీల్లో తయారు చేసే కేకులలో హానికర రసాయనాలు మరియు రంగులు వాడొద్దని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎస్. రామచందర్ హెచ్చరించారు. మంగళవారం నగరంలోని పలు హెూటళ్లు బేకరీలను.. కడప ఆహార భద్రత అధికారి డాక్టర్ ఎం. హరిత, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌లతో కలిసి.. జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎస్. రామచందర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పట్టణంలో ప్రముఖ హెూటల్లులు మరియు బేకరీల నందు తనిఖీలు నిర్వహించి వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆయా హెూటళ్లు, బేకరీల్లో శాంపుల్స్ తీసి ఆహార పరిశోధన కేంద్రంకు పంపడం జరుగుతుంది. పరిశుభ్రత లేనటువంటి వాటికి చలానాలు కట్టించడం జరిగింది. పరిశోధన నిమిత్తం కేక్, స్వీట్స్ శాంపుల్స్ ను ఆహార ప్రయోగశాల లాబరేటరీకి పంపించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా.. వినియోగదారులను అమితంగా ఆకట్టుకునే అధిక లాభాలు పొందాలన్న ఆలోచనా రీతిలో.. బేకరీల నిర్వాహకులు ఎవరైనా రసాయనాలు, రంగులు వాడినట్లయితే వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుచుతుందన్నారు. స్వీట్ల తయారీలో వ్యాపారస్తులు జాగ్రత్త వహించి.. స్వచ్ఛమైన నూనె, ఆహార పదార్థాలను వినియోగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందని సూచించారు.

## కలసపాడులో వైభవంగా హిందూ సమ్మేళనం

(మొదటి పేజీ తరువాయి)



అనేక మంది హిందూ దేవుళ్ళు, భరతమాత వేశాధారణ లతో కలసపాడు పట్టణం పులకించిపోయింది. అందులో భాగంగా మన కలసపాడు మండలానికి సంబంధించిన హిందూ సమ్మేళనం కలసపాడు పట్టణంలో అంగరంగవైభవంగా జరిగింది మొదటగా ఆంజనేయస్వామి గుడి దగ్గరనుండి 30మంది విద్యార్థులు భరతమాత వేషధారణలో, సీతారామలక్ష్మణులు, పరమ శివుడు, ఛత్రపతి శివాజీ రాణి రుద్రమదేవి, స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మీ బాయి వంటి వారి వేషధారణలతో, ఐదు కోలాట బృందాలతో పట్టణ పుర ప్రముఖులు, చుట్టుప క్కల గ్రామాలనుండి వచ్చిన హిందూ బంధువులతో, కలసపాడులో చరిత్రలో కని విని ఎరుగని రీతిలో భారీ శోభయాత్ర చిత్త మనోహర్ రెడ్డి కళ్యానమండపం వరకు సాగింది. అనంతరం చిత్తా మనోహర్ రెడ్డి కళ్యాన మండపంలో హైందవ సమ్మేళన సభ జరిగినది, ఈ కార్యక్రమం లో శ్రీమతి కామిశెట్టి వెంకట రామా దేవి సాధు భాస్కర స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విందు భోజనాలు చేసి అందరూ ఆనందంగా తమ గ్రామాలకు చేరుకోవడం జరిగింది.

## నారాయణ నామస్మరణతో మార్మోగిన రామాపురం పుణ్య క్షేత్రం

(మొదటి పేజీ తరువాయి)





తెల్లవారుజామున ఐదు గంటల నుంచి సాయంత్రం అరు గంటల వరకు కొనసాగింది రాత్రి స్వామివారికి మహా మంగళహారతి నిర్వహించారు , సుమారు రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం లోని దేవత మూర్తుల మూలవిరాట్ రూపాల వల్ల ,భూలోక వైకుంఠంగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది, చిరుమందహాసుడై చిద్విలాస రూపంలో మోక్షావతారంలో శ్రీమహావిష్ణువు మోక్ష నారాయణ స్వామి రూపంలోదర్శనమిచ్చారు మూలవిరాట స్వరూపం ప్రపంచంలో ఎక్కడా లేని రూపాలతో కొలువై భక్తులను ఆకట్టుకుంటోంది,ఈ ఆలయం లో ఉత్తర ద్వారా దర్శనం చేస్తే వెయ్యి మహా ఆలయాల లో ఉత్తర ద్వారం ద్వారా మహావిష్ణువు ను దర్శించినంత పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసం భక్తులలో ఉంది ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని కడప పొద్దుటూరు మైదుకూరు ముద్దనూరు పులివెందల ప్రాంతాలతో పాటు కర్నూలు చిత్తూరు అనంతపురం జిల్లాలనుంచి కూడా విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి ఉత్తర ద్వార దర్శనం కోసం విచ్చేశారు ఆలయ ప్రధాన సేవకులు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్యసాయినా శర్మ భక్తులకు భోజన సదుపాయం మంచినీటి సౌకర్యం పూజల నిర్వహణ ఏర్పాటు చేశారు ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు దేవదేవుల అనుగ్రహం కలగాలని ప్రార్థించారు , మోక్ష నారాయణ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని ఆలయానికి విచ్చేసిన భక్తాదులు పేర్కొంటున్నారు తాము ఎన్నో ఆలయాలలో ఉత్తర ద్వారం ద్వారా దేవతామూర్తులను దర్శించామని కానీ ఈ ఆలయంలో ఉత్తర ద్వారం ప్రవేశం చాలా విశిష్ట ప్రత్యేకతగా ఉందన్నారు .సాయంత్రం ఆలయ మాడవీధులలో మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వారిని గరుడ వాహనంపై ఊరేగించారు అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. ఈ ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా దేవదేవులను దర్శించిన ప్రతి ఒక్కరికి సకల శుభ ఫలితాలు చేకూరుతాయని విజ్ఞులు పేర్కొంటున్నారు.

## అంతర్ రాష్ట్ర బ్యాగ్ లిఫ్టింగ్ ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)





తెలిపారు. దొంగతనం అనంతరం మధ్యలో దిగిపోయి వెనుక వస్తున్న తమ కారులో ఎక్కి అనుమానం రాకుండా గదుల వద్దకు వెళ్లి విశ్రాంతి తీసుకునే పద్ధతిని అనుసరించే వారిని పేర్కొన్నారు. కడప జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్ పరిధిలో వీరు దొంగతనాలకు పాల్పడినట్టు వెల్లడైందన్నారు. వాటిలో ఎర్రగుంట్ల, ముద్దనూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేల్, పోరుమా మిళ్ళ, కలసపాడు, పులివెందుల, అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, మద్దిమ డుగు, ఇవే కాకుండా విజయవాడలోని అనేక ప్రాంతాలలో ఈ ముఠా బ్యాగ్ దొంగతనాలకు పాల్పడిందని వివరించారు. వీరు దొంగలించిన బంగారంలో కొంత భాగాన్ని తమ ప్రాంతాలలో పరిచయాల ద్వారా అమ్మడం తాకట్టు పెట్టడం చేస్తుండేవారిని అన్నారు. మిగిలిన బంగారాన్ని తమ వద్దే ఉంచుకునేవారని ఈ క్రమంలో నేరస్తులు దొంగలించిన బంగారంలో కొంత భాగం రాజమండ్రిలోని జెట్టి జ్యువెలర్స్ దుకాణం నందు తాకట్టు పెట్టినట్లు వెల్లడైందన్నారు. తొందరలోనే ఆ బంగారాన్ని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికి స్వాధీనం చేసుకున్న దొంగలించిన సొమ్ము సుమారు రూ. 75 లక్షల విలువ చేసే 507 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 1.50 కేజీ వెండి, రూ. 61,000 నగదు, రూ. 4 లక్షల విలువైన కారు, నేరాలకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుందామని ఎస్పీ తెలిపారు.ఈ కేసులో మొత్తం 9 మంది అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేశామని వారిలో తోండా పోసమ్మ, వయస్సు( 40) భర్త,పోతురాజు, టీ.నగర్, గోకవరం, తూర్పు గోదావరి జిల్లా. తోండా పోతురాజు, వయస్సు: (45) సంవత్సరాలు, తండ్రి సతిరాజు, టీ.నగర్, డ్రైవర్ల కాలనీ, గోకవరం, తూర్పు గోదావరి జిల్లా. అంబటి సీత, భర్త: కొండయ్య, డ్రైవర్ల కాలనీ, గోకవరం, తూర్పు గోదావరి జిల్లా. కవీటి అరుణ,:( 32 ,) భర్త, నాగరాజు, పులివెందుల పట్టణం. పాల శ్రీకాంత్, వయస్సు:( 55) తండ్రి: వెంకట స్వామి, నరసింగాపురం గ్రామం, రాజుగారికుంట, పిఠాపురం మండలం, పాల సుమతి, వయస్సు (50) భర్త,శ్రీకాంత్, నరసింగాపురం గ్రామం, రాజుగారికుంట, పిఠాపురం మండలం, పాల వంశీ, వయస్సు (23) తండ్రి: శ్రీకాంత్, నరసింగాపురం గ్రామం, రాజుగారికుంట, పిఠాపురం మండలం, నాగళ్ల శివకుమార్, వయస్సు: (32) సంవత్సరాలు, తండ్రి గోపాలం, నంది వీధి, ఏలేశ్వరం, తూర్పు గోదావరి జిల్లా. పాల ప్రేమ్ కుమార్, తండ్రి శ్రీకాంత్, నరసింగాపురం గ్రామం, రాజుగారికుంట, పిఠాపురం మండలం, చెందినవారని తెలిపారు. ప్రస్తుతం ఈ ముఠాపై మొత్తం 23 కేసులు ఛేదించడం జరిగిందని గత పది సంవత్సరాలలో గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, నంద్యాల, తూర్పు గోదావరి, కాకినాడ, బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ప్రకాశం, రాజమహేంద్రవరం, అనంతపురం తదితర జిల్లాల్లో అనేక కేసులు నమోదయ్యాయి. పోషమ్మ పై 15 కేసులు, పోషమ్మ భర్త పోతురాజు మీద 42 కేసులు, అంబటి సీత మీద 10 కేసులు, కావేటి అరుణ - 1 కేసు, పాల శ్రీకాంత్ - 1 కేసు నమోదు అయ్యాయని ఎస్పీ తెలిపారు. వీరిలో ముగ్గురిపై పిడి యాక్ట్ పెడుతున్నట్టు వివరించారు. ఈ కేసును చేదించడంలో కీలక పాత్ర వహించిన పోలీసులకు ఎస్పి నచికేత్ విశ్వనాథ్, రివార్డులు ఇచ్చి అభినందించారు.

## లింగాల మండల వ్యాప్తంగా ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఆలయాలలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ప్రతి ఆలయంలోనూ ఉత్తర ముఖ ద్వారం (వైకుంఠ ద్వారం)ను ప్రత్యేకంగా అలంకరించి తెరిచారు. భక్తులు ఉత్తర ముఖ ద్వారం గుండా ప్రవేశించి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువకులు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ఆధ్యాత్మిక ఉత్సవంగా మలిచారు. ఆలయాల వద్ద భక్తుల రద్దీతో పాటు పండుగ వాతావరణం నెలకొంది. మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు ప్రశాంతంగా, శాంతియుతంగా కొనసాగగా భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం నూతన కమిషనర్‌కు సన్మానం



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం నూతన కమిషనర్‌గా కడప నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది రవి యాదవ్ నియమితులు కావడంతో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత కొమ్మదిన్నె మండలం విశ్వనాథపురం ఐకాన్ విల్లాస్‌లోని రవి యాదవ్ గృహానికి పలువురు న్యాయవాదులు వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. న్యాయరంగంలో ఆయన అందించిన సేవలు అభినందనీయమని, నూతన బాధ్యతల్లోనూ ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాచిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ డీకే రమణ, సురేష్, శావలయ్య, పరిమళ, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక అక్షరాస్యతపై కళాజాత

### పుణ్యక్షేత్రమైన వెల్లాలలో సదస్సు




**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీ బ్రాంచి పర్యవేక్షణలో మంగళవారం సాయంత్రం పుణ్యక్షేత్రమైన వెల్లాలలో ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలపై శ్రీ ఉమా మహేశ్వరి రూరల్ ఫోక్ ఆర్ట్ కళాజాత బృందం పలు ప్రదర్శనలు నిర్వహించారు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన సురక్ష బీమా యోజన రైతులకు వ్యవసాయ రుణాలు పొదుపు సంఘాలు అభివృద్ధి డిజిటల్ లావాదేవీలు మొబైల్ బ్యాంకింగ్ సేవలు తదితరు వాటిపై మాటలు పాటలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఈ ప్రదర్శన జరిగింది ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వై ఎం ఆర్ కాలనీ డిసిసి బ్యాంకు మేనేజర్ హైమావతి అసిస్టెంట్ మేనేజర్ నాగవర్ధన్ రెడ్డి టంగుటూరు సొసైటీ సీఈవో గురువయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని రోడ్లు, భవనాల అతిథి గృహం ఎదురుగా ఉన్న జడ్పీ స్థలంలో నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మంగళవారం భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను కేవలం ఖాళీగా ఉంచడమే కాకుండా, ఆ స్థలాలను అభివృద్ధి చేసి ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే వనరులుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఆ ఉద్దేశంతోనే కళాక్షేత్రం పక్కన ఖాళీ స్థలంలో కూడా కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి, సీఈవో ఓబులమ్మ, వైస్ చైర్మన్ బాలయ్య, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఐఏఎల్



**కడప సిటీ, మెజర్‌న్యూస్:** భారత న్యాయవాదుల సంఘం జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామినికి, మహిళా కోర్టు న్యాయ మూర్తి రమేష్ కుమార్‌కు సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష కుమారి, అసీఫా సుల్తానాలకు మంగళవారం సాయంత్రం భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ కలిసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు నాగ అర్చన, కృష్ణమ్మ, వరలక్ష్మి నాగముని, ఎం నాగేశ్వర రావు, టీవీ రమణ, హరీష్ మల్లికార్జున ధర్మకుమార్ హరీష్ చిన్నయ్య టీవి రమణ సూర్యనారాయణ రెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంకట శివ నాగభూషణం సుధాకర్ బాలసుబ్బయ్య వై.రామ గంగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## రబిలో పంట నమోదు తప్పనిసరి

### మండల వ్యవసాయధికారి రమేష్



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ మండలంలో ఈ రబి సీజన్ 2025లో సాగు చేసిన ప్రతి పంటను సంబంధించి పంట నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయధికారి రమేష్ సూచించారు. వెలిదండ్ల గ్రామంలో జరుగుతున్న ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి పరిశీలించి వారితో మాట్లాడారు. పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల బీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. అలాగే పంట నమోదును సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలని నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలనీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది జగదీశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



పులివెందుల మేజర్ న్యూస్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ లో వెలసిన శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి సుమేత ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు మంగళవారం తెల్లవారుజామునే వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వరద రాజుల స్వామి ఆధ్వర్యంలో ఉత్తర దక్షిణ ద్వారాలకు బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి. సుబ్బారెడ్డి బి వి మదన్ మోహన్ రెడ్డిల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఉత్తర దక్షిణ ద్వారాల ద్వారా భక్తులను పంపిస్తూ స్వామివారి దర్శన భాగ్యాలను కలిగించే ఏర్పాటు చేశారు. భక్తులు కూడా ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా అశోక్ కుమార్ రెడ్డి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నాపై నమ్మకం ఉంచి నన్ను భారతీయ జనతా పార్టీ కిసా న్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులుగా నియమించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డికి అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇందుకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కి, రాష్ట్ర అదికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ విప్, జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి కి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార స్వామి కి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, రైతుల సమస్యల పరిష్కారానికి పాటుపడతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కేఫ్ ను ప్రారంభించిన వెంకటాద్రి స్వామి




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్. బ్రహ్మంగారిమఠం మఠంలోని మల్లెపల్లె రహదారిలో సన్ రైస్ కేఫ్‌ను కుమారుడు వెంకటాద్రి స్వామి మంగళవారం ప్రారంభించారు ఆయనతోపాటు బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి తెదేపా వైకాపా నాయకులు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

## ఖాజీపేట ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సీఐ వంశీధర్



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు ఖాజీపేట సీఐ వంశీధర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, భద్రంగా జరుపుకోవాలని ఆయన కోరారు. వేడుకల సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు తావివ్వకుండా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు, పెద్దలు అందరూ తమ ఇళ్లలోనే ఉత్సవాలు జరుపుకోవాలని, పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరఫున పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వంశీధర్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను సీఐ వివరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టపాసులు, డీజేలు పూర్తిగా నిషేధించబడినట్లు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించరాదని, ప్రజా రహదారులపై సంబరాలు చేయడం నిషేధమని పేర్కొన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఎలాంటి సడలింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, అధిక శబ్దంతో ప్రజలను ఇబ్బంది పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయానికి మూసివేయాలని, బహిరంగ ప్రదేశాలు మరియు ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ వంశీధర్ స్పష్టం చేశారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఏపీ స్టేట్ రోడ్డు రవాణా డైరెక్టర్ సాధన గారి రంతు



కలసపాడు, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి (కాలువ కట్ట) క్షేత్రము నందు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈ క్షేత్రం నందు వెలసిన శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి నీ ఏపీ స్టేట్ రాష్ట్ర రోడ్డు రవాణా డైరెక్టర్ సాధనకారి రంతు దంపతులు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శన భాగ్యం ప్రసాదించెను. మంగళవారంవైకుంఠ ఏకాదశి పర్వదఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం ప్రధాన అర్చకులు వారిని ఆశీర్వదించడం తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరడమైనది. ఈ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ ధర్మకర్త మోటపోతుల తిరిపేలయ్య, మరియు కమిటీ అధ్యక్షులు చాటకొండు సత్య నారాయణ మాట్లాడుతూ ఈ ఆలయ విశిష్టత గురించి తెలియజేస్తూ ఆలయ ధర్మకర్త అయిన మోటపోతుల తిరిపాలయ్యకు స్వప్నంలో స్వామివారి సాక్షాత్కరించి నేను ఈ కొండపై వెలసి ఉన్నాను కావున నాకు ఈ కొండ పై నాకు ఆలయమును నిర్మించవలసినదిగా ఆదేశించడం అయినది. అందుకు ఆయన ఆ ఊరి గ్రామస్తుల సహాయంతో కొండపైకి వెళ్లి వెతకగా కలలో సాక్షాత్కరించిన అదే రూపం లో అక్కడ వారికి దర్శనమిచ్చెను. అప్పుడు స్వామి వారి ఆదేశాల మేరకు దాతల సహాయ సహకారాలతో ఆలయంను నిర్మించెను. అప్పటి నుండి భక్తుల కోరికలు తీరుస్తూ ఈ క్షేత్రము నందు స్వామి వారు కొలువై ఉన్నారు. ప్రతి శనివారం దర్శనానికి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు అని ఆలయ ధర్మకర్త మోటపోతుల తిరిపాలయ్య తెలిపారు.

## శివయ్య పండగపూట నీ దర్శన భాగ్యం ఎక్కడయ్యా

### సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం తెరవకపోవడంతో ఆందోళన చెందుతున్న కణంపల్లె గ్రామస్తులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** శివయ్య పండగపూట నీ దర్శన భాగ్యం కూడా మాకు కలగ లేదయ్య అంటూ పులివెందుల మండల పరిధిలోని కణం పల్లె గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా పండుగ రోజులలో ఆలయాలలో అర్చకులు నిర్వహణ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పండగ రోజులలో పులివెందుల మండల పరిధిలోని సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న కణం పల్లె మోట్నూతల పల్లె ప్రజలే కాక పులివెందుల నుంచి భక్తులు అక్కడికి వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే సత్యసాయి జిల్లా తలుపుల మండలం నుండి సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం దగ్గరగా ఉండడంతో తాండ నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తూ ఉంటారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తులు వెళితే అక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం నిర్వహించాలి కానీ అర్చకులు ఆలయం తలుపులు తెరవడం లేదని కణంపల్లి గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండగ రోజుల్లో కూడా ఆలయ తలుపులు తెరవకపోతే గ్రామస్తులు ఎక్కడికి వెళ్లాలని వారు వాపోతున్నారు. సిద్ద లింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఆంజనేయస్వామి గుడితో పాటు నవగ్రహాలు కూడా ఉన్నాయి. సిద్ధలింగేశ్వర ఆలయం లేదు ఆంజనేయస్వామి ఆలయం నవగ్రహాలకు ఏర్పాటుచేసిన గుడి తలుపులు కూడా తెరవక పోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండగ రోజుల్లో కూడా ఆలయ నిర్వాహకులు ఆలయ అర్చకులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఆలయ తలుపులు తెరవక పోవడానికి చూస్తే ఇలాగే అర్థమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత దేవాదాయకు సంబంధించిన అధికారులు స్పందించి ప్రతిరోజు ఆలయ తలుపులు తెరిచి సిద్ద లింగేశ్వరునికి పూజలు చేయాల్సిందిగా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## ఈ క్రాప్ బుకింగ్ ఆకస్మిక తనిఖీ లో డా. చంద్రనాయక్



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం పరిధిలోని కొత్త గంగిరెడ్డి పల్లి లో ఈ క్రాప్ బుకింగ్ జరిగే విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి డా. చంద్ర నాయక్ ,(కడప) ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా మండల పరిధిలో ఈ రబీ సీజన్లో సాగు చేసిన పంటలు శెనగ ,మినుము, నువ్వులు తదితర పంటలను రైతులు కచ్చితంగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని, తద్వారా ప్రభుత్వం పథకాలు నేరుగా లబ్ధి చేకూరుతాయని రైతులకు తెలియజేశారు. ఈ తనిఖీలో ఇప్పటిదాకా ఎంత మేరకు ఈ క్రాప్ చేశారని ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత గడువులోగా ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ సురేష్ కి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కడపలో రాజంపేటను కలపడం శుభ పరిణామం

### టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** కడపలో రాజంపేటను కలపడం శుభ పరిణామం, ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రజల మనోభావాలను గౌరవించి సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం పట్ల టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా సీఎం రెండు అడుగులు ముందుకేసి ఈ నిర్ణయం తీసుకున్నారని, ఇది ఆ ప్రాంత ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేస్తుందని, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదించడంలో జిల్లా కలెక్టర్ చేసిన కృషిని ఆయన ప్రత్యక్షంగా అభినందించారు. ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రజల కోరిక మేరకు మంచి నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి యువతను దగా చేసింది

### ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన

### బ్రహ్మ సాగర్ నుండి కడపకు నీరు

### పెన్నాలో మురుగునీరు కలవకుండా రీసైక్లింగ్

### ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి, వైసిపి ఐదేళ్ల పాలనలో యువతను దగా చేసిందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి తీవ్రస్థాయిలో ఆరోపించారు. ద్వారకా నగర్ లోని ఆమె నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం ముందుకు వెళుతుందని, పేదల పిల్లలు బాగా చదవాలని తల్లికి వందనం ద్వారా రూ, 10 వేల 90 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, శ్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిందని, ఈ పథకం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం తగ్గిందన్నారు. వికలాంగులు పెన్షన్ ఎక్కడైనా తీసుకునే వీలు ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాల్లోకి 6 300 కోట్లు జమ చేయడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. పురోహితులకు, మౌజనులకు గౌరవ వేతనం అందుతుందని, డీఎస్సీ ద్వారా 16 వేల మందికి ఉద్యోగాలు అందివ్వడం జరిగిందన్నారు. 5500 మంది పోలీసు ఉద్యోగాలకు సెలెక్ట్ అయితే అందులో మహిళలు ఎక్కువగా ఉన్నారన్నారు. శాశ్వతంగా కడప త్రాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా రూ, 800 కోట్లతో బ్రహ్మ సాగర్ నుండి నీటిని తీసుకువచ్చే అందుకు పనులు ప్రారంభం అవుతుందన్నారు. పెన్నా నుండి కడపకు నీరు సరఫరా అవుతుందని, వినియోగించిన వృధా మురుగునీరు తిరిగి పెన్నాలో కలుస్తుందని, నీటి కాలుష్యం కాకుండా మురుగునీటిని శుద్ధి చేసి, నదిలో వదిలే ప్రయత్నం జరుగుతుందన్నారు. బుగ్గ వంక శుద్ధి చేయడంతో దోమల నివారణ అయిందన్నారు. అత్యంత ప్రాధాన్యత పనులను పూర్తి చేస్తామన్నారు. కడపను పూర్తిగా నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరం చేసేందుకు పూర్తిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కెమెరాల కొనుగోలుకు కావలసిన ధనాన్ని, ధనికుల నుండి చందాల రూపంలో వసూలు చేస్తామన్నారు. గాంజా ముఠాను ప్రోత్సహించే వారు ఎన్ని అపోహలు పన్నిన, కడప పూర్తిస్థాయిలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండే విధంగా చేస్తానని ఆమె చెప్పారు.

## జన వికాస్ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని కోపరేటివ్ కాలనీ లో ఉన్న కె కె ఆడిట్ ఆఫీస్ నందు జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తాహిర్ ఆధ్వర్యంలో సంస్థ రూపుదిందించిన సేవ్ గర్ల్ చైల్డ్, ఆత్మహత్యలు వద్దు ప్రాణాలు ముద్దు అనే నినాదం తో క్యాలెండర్ రూపొందించారు. మంగళవారంక్యాలెండర్ ను కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నజీముద్దీన్, టీడీపీ నగర అధ్యక్షులు పి మన్సూర్ అలీ ఖాన్, ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ జిల్లా అధ్యక్షులు కె వి రమణ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పేద ప్రజలను ఆదుకోవడానికి గత 14 సంవత్సరాల నుంచి ఎన్నో సామజిక సేవలు నిర్వహిస్తున్న తాహిర్ ను ముందుగా వారు అభినందించారు. అవసరమైన పేద బడుగు బలహీన ప్రజలకు సేవలు అందించినపుడు సంస్థ కు మంచి పేరు లభిస్తుందనారు. సేవ చేయాలనే ఆకాంక్ష చాలా మంది లో ఉన్న వారిలో అతి కొద్ది మందికే అది సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతినిధులు నూనె నగేష్ ,డాక్టర్ శ్రీనివాసులు,మన్నెం చలపతి రావు,సి.ఎస్ నాసర్ అలీ,సెల్వం ఆచారి,అబ్దుల్ వాజీద్,మస్తాన్ వల్లి,ఖూన్ కా రిస్తా చైర్మన్ తారీక్ అలీ, దావు బ్రిక్స్ అధినేత షారుఖ్ ఖాన్, లక్ష్మి నర్సింహా, బాసీర్, సాధాక్, రాజశేఖర్, తోసిఫ్ పాల్గొన్నారు

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి





**పులివెందుల , మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా పులివెందుల పట్టణంలోని వైష్ణవ ఆలయాలు మంగళవారం భక్తులతో కిటికీటలాడాయి .వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉలిమిల్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ఎంపీ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన ఎద్దుల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. అంతేకాక పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంతో పాటు శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ వేడుకలలో తెల్లవారుజాము నుంచి పులివెందుల పట్టణంలోని భక్తాదులందరూ ఉత్తర ద్వార దర్శనంతో పాటు స్వామివారిని కూడా దర్శించుకున్నారు అనంతరం పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారికి కాయ కర్పూరాలను సమర్పించారు. ఈ ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు డిఎస్పి మురళి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఆడబిడ్డ చదువు అవనికి వెలుగు : మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్

### చదువుతో పాటు క్రమశిక్షణ సేవాగుణం

### అలరచుకోవాలి ప్రిన్సిపల్ శ్రీనివాసులు

### నేత్రదానం తో అంధులకు చూపు ఇద్దాం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఆడబిడ్డ చదువు అవనికే వెలుగు అని పులివెందుల మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్) లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా హాజరైన మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజం లో ప్రతి ఆడబిడ్డ తప్పనిసరిగా చదువుకోవడం తద్వారా ఆ కుటుంబం, గ్రామం అభివృద్ధి తోనే దేశాభివృద్ధి చెందుతుంది. అందుకే ఆడబిడ్డ చదువు అవణికి వెలుగు అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మరియు ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా వారం రోజుల పాటు వివిధ రకాల సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మమేకమై ఈ ప్రత్యేక శిబిరం విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ నాగేంద్రమ్మ కు, వాలంటీర్ లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ శిబిరం మీ జీవితంలో ప్రత్యేక గుర్తింపు గా భావించి ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రమశిక్షణ, సేవాగుణం అలవరచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ముందుగా నేత్రదానం ఆవశ్యకత కలిగిన పోస్టర్ లను అతిధుల చేతులమీదుగా విడుదల చేశారు. కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన వయసు పరిమితం లేకుండా నేత్రదానం అవగాహనా కలిగించి 9966509364 కి సమాచారం ఇచ్చి నేత్రదానం తో అంధులకు వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అనంతరం ఈ శిబిరం నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## వైకుంఠ ఏకాదశి శుభవేళ.. స్వామివారి సేవలో హెచ్ ఎల్ సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురంలోని ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, సింహాద్రిపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా గోవిందుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం గావించారు. ఆ శ్రీనివాసుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రార్థించారు.

సూర్య www.suryaa.com



# ప్రజలకు క్యాలెండర్‌లు పంపిణీ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో మంగళవారం జరిగిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ప్రజలందరికీ వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో 2026 వివేకానందుడి క్యాలెండర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ యుగ పురుషుడు స్వామి వివేకానందుడి భావాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఆయన అడుగుజాడల్లో పయనించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చెముడూరు వీరస్వామి, కర్నాటి మద్దిరెడ్డి, జాలాది రవి పాల్గొన్నారు.

# వేయి నూతుల కోన “”ఉత్తర ద్వార దర్శనం”” లో పోటెత్తిన భక్తులు

### ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి పంచాయతీలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన వేయి నూతుల కోన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరటం విశేషం.. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం రమణీయంగా భక్తులకు కనువిందు చేయటం విశేషం. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఉత్తర ద్వార దర్శనం ప్రాముఖ్యత గురించి భక్తులకు వివరిస్తూ, వైకుంఠ ఏకాదశి ధనుర్మాసంలో వచ్చే అత్యంత పవిత్రమైన రోజనీ ఇది 24 ఏకాదశు లలోకెల్లా విశిష్టమైనదని ఈ రోజున మూడు కోట్ల దేవతలు భూమి పైకి వచ్చి విష్ణువును స్తుతిస్తారని అందుకే ఈరోజు ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారని పేర్కొన్నారు. సంక్షిప్తంగా ఈ రోజున ఉత్తర ద్వారం ద్వారా విష్ణువును దర్శించుకోవడం, ఉపవాసం ఉండటం. విష్ణు సహస్రనామ పారాయణ చేయటం ద్వారా మోక్షం లభిస్తుందని పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసమని తెలిపారు. అనంతరం ఆలయ సిబ్బంది భక్తులకు భోజన వసతి కల్పించడం విశేషం.

# రైతు పరిస్థితి కడు దయనీయం

### - గిట్టుబాటు ధర లేక రైతులు లబోదిబో



వేంపల్లె మేజర్‌న్యూస్: రైతు పరిస్థితి కడు దయనీయంగా మారిందని, ఏ పంటకు గిట్టుబాటు ధర లేక లబోదిబో అంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఈ ఏడాది విఫల నామ సంవత్సరంగా తయారైందన్నారు. ఎరువుల ధరల పెరుగుదల, యూరియా కొరత, పంటల బీమా అమలు, పంట నష్ట పరిహారం అందలేదన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ ఒక ఏడాది అసలు అమలు కాలేదని, ఏడాదికి రూ.20 వేలు చెప్పి, రూ.6 వేలు కోత పెట్టారన్నారు. దీంతో పాటు కౌలు రైతులకు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని, ఇప్పటికీ అతిగతి లేదన్నారు. విద్యుత్ సర్దుబాటు పేరుతో అదనపు భారం, మద్యం బెల్ట్ షాప్ లు, డ్రగ్స్, గంజాయి దుష్ట సంస్కృతీ పాఠశాలల్లో కూడా ప్రవేశించిందన్నారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేట్ పరం చేయాలని నిర్ణయం చారిత్రక తప్పిదమన్నారు. కనీసం వచ్చే ఏడాదైనా సఫలం కావాలని తులసిరెడ్డి ఆశిద్దామన్నారు.

# పిఆర్ఎస్ వైఎఫ్ నూతన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. సరస్వతి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన 2026వ సంవత్సర క్యాలెండర్ను కడప నగరంలోని కలెక్టరేట్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ కె. సరస్వతి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక ఉద్యమకారుల ఫోటోలతో రూపొందించిన ఈ క్యాలెండర్ సమాజంలో అవగాహన, చైతన్యం పెంపొందించడానికి దోహదపడుతుందని పేర్కొంటూ పిఆర్ఎస్ వైఎఫ్ నాయకత్వాన్ని అభినందించారు. పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేస్తోందని, ముఖ్యంగా నిరుద్యోగుల సమస్యలపై, కరువు ప్రాంతమైన రాయలసీమలో పరిశ్రమల స్థాపన ద్వారా వలసలను నివారించి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అలాగే విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తూ పేద విద్యార్థులు, యువతకు అండగా నిలుస్తోందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా పనిచేసి పేద విద్యార్థులు, యువతకు మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, వార్డెన్లు,



ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యాసంస్థల యాజమాన్యాలు మరియు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్, రాష్ట్ర నాయకులు ఓరుగంటి నాగేంద్రబాబు, పి. వెంకటరమణ, నగర నాయకులు నంద కిషోర్, మహేంద్ర, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట లో బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్.పి



కడప క్రైమ్ మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ మంగళవారం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం సందర్శించి బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించి ఒంటిమిట్ట సి.ఐ నరసింహరాజు కు పలు సూచనలు చేశారు. తూర్పు, దక్షిణ ద్వారం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించి మహిళలు, వృద్ధులు, దివ్యంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం చేసుకునేలా చూడాలని సి.ఐ సూచించారు. సి.సి కెమెరాల గురించి ఆరా తీశారు. పనితీరును అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్, వి.ఐ.పి పార్కింగ్ లను జిల్లా ఎస్.పి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ సీఐ.సదాశివయ్య, రిమ్స్ సి.ఐ రామకృష్ణా రెడ్డి, సిద్దవటం ఎస్.ఐ మహమ్మద్ రఫీ, రిమ్స్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకుడు పాలకొలను లక్ష్మీనారాయణ రెడ్డి



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులు ఉండాలని వైసీపీ రాష్ట్ర ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీ పాలకొలను లక్ష్మీనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి ముక్తిదాయకమైన పవిత్ర పర్వదినమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని ఆయన కోరారు. అలాగే వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి, పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జడ్పిటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

# సామాజిక, పర్యావరణంపై అవగాహన అవసరం

### - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థికి సామాజిక, పర్యావరణ అంశాలతో పాటు సామాజిక బాధ్యతపై అవగాహన అవసరమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. మంగళవారం జాతీయ సమైక్యత శిబిరం ద్వారా శిక్షణ పొంది వచ్చిన విధ్యార్థి లక్ష్మి నరసింహ కి ప్రశంస పత్రం అందజేశారు. ఈనెల 22 నుంచి 28 వరకు హైదరాబాద్ లోని ఎంఎల్ఆర్ టెక్నాలజీ విద్యాలయంలో వివిధ సామాజిక అంశాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికై శిక్షణ పొందారు. వీటి పట్ల కళాశాల బృందం హర్షం వ్యక్తం చేశారు. అలాగే తాము నేర్చుకున్న ఆ సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించాలని ఎన్ఎస్-ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ లు విధ్యార్థిని తెలియజేశారు.

# ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### - సీఐ టి.నరసింహులు



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రజలు తమ ఆరోగ్యంపై పలు జాగ్రత్తలతో పాటు శ్రద్ధ వహించాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ కాంప్లెక్స్ రూమ్ ల్లోని ఆర్ఎక్స్ గో ఫార్మా నందు బిపి, షుగర్, బరువు చెకప్ ప్యాంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయని, దీన్ని ప్రారంభదశలోనే గుర్తించి వైద్యుల సలహాలు పాటించాలన్నారు. సులభతరం, తక్కువ ఖర్చుతో సంబంధిత పరిక్షలు చేసేందుకు ప్రజల సౌకర్యార్థం కోసం వైద్యుడు డా.షరీఫ్, కేవలం రూ.10లతో ఆ మూడు పరీక్షలను అందజేస్తున్నట్లు వివరించారు. అలాగే డా.షరీఫ్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, తక్కువ ఖర్చుతో కూడిన బిపి, షుగర్ వ్యాధి నిర్ధారణకు ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే ప్రతి రోజూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవులను రాత్రిపూట దొంగలించుతున్న దొంగలు

## రెండు నెలలుగా 40 ఆవులను ఎత్తుకెళ్లినట్లు సమాచారం



**మైదుకూరు మేజర్‌న్యూస్:** కడప జిల్లా మైదుకూరు మండలంలోని గంజికుంట తాండ పంచాయతి లోని తాండవాసులు అడవి ప్రాంతంలో ఆవులను మేపుకొని సాయ సంధ్య వేళ చల్లబసాయపల్లి డ్యాం దగ్గర్లో ఆవుల దొడ్డి లో వదులుతున్న గంజికుంట తాండ వాసులు. ఈ మధ్యకాలంలో రెండు నెలల నుండి కొంతమంది ఆవులను దొంగతనానికి పాల్పడుతున్నారు. విషయం తెలుసుకున్న యజమానులు రాత్రిపూట దొంగలు వచ్చే సమయానికి కాపు కాయడం జరిగింది. సోమవారం సాయంత్రం, రాత్రివేళలో దొంగలు ట్రాక్టర్ లో కొంతమంది మనసులతో వస్తున్న విషయం తెలుసుకొని కాపు కాచిన ఆవుల యజమానులు, వారిని పట్టుకొని పోలీసులకు అప్పజెప్పిన ఆవుల యజమానులు గ్రామ ప్రజలు. ఆవుల యజమానులు చాలా కాలం నుండి మేము ఆవులను నమ్ముకొని జీవనం సాగిస్తున్నాము. మమ్మల్ని కడుపు కొడుతున్న దొంగలని శిక్షించి న్యాయం చేయాలని గంజికుంట తాండ వాసులు పోలీసులను వేడుకున్నారు.

# మిట్టమాను పల్లెలో గ్రామసభ




**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలం మిట్టమాను పల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా మిట్టమాను పల్లె గ్రామంలో భూముల రీ సర్వే పై గ్రామ సభ నిర్వహించారు. జనవరి 2 వ తేదీ నుండి జరుగు రీ సర్వేలో రైతుల పొలాల వద్దకు అధికారులు వచ్చినప్పుడు వారి వద్ద ఉన్న పాస్ బుక్ లు, డాక్యుమెంట్లు చూపించి తప్పులు సరి చేయించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో రీ సర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీలో మైదుకూరు మండల తహసిల్దార్ మరియు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

## తెల్లవారుజాము నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం తెల్లవారుజామునే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాల్లోని వైష్ణవ దేవాలయాలలో వైకుంఠ ఏకాదశిని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పుణ్య స్థానాలను ఆచరించి కాయ కర్పూరతో దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదలను స్వీకరించారు. పులివెందులలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు కిలోమీటర్ల దూరంలో క్యూ లైన్ లలో నిలబడి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నదానాలను ఏర్పాటు చేశారు.

# బీటీయూ ఏపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## ఉపాధ్యాయులకు బోధనా స్వేచ్ఛ ఇవ్వాలి : మేకల శివార్జున




కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : బహుజన టీచర్స్ యూనియన్ (బీటీయూ ఏపీ) సంఘ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ఉపాధ్యాయులపై అనవసరంగా యాప్‌లు, బోధనేతర పనుల భారాన్ని మోపుతూ విద్యార్థులకు చదువు చెప్పే సమయాన్ని హరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించడంలో, మాతృభాషలో ఎల్ఎస్ఆర్‌డబ్ల్యూ నైపుణ్యాలు, గణితంలో చతుర్విధ ప్రక్రియలను నేర్పించడంలో స్వేచ్ఛ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేము చెప్పినట్టే చదువు చెప్పాలని ఆదేశించడం ఉపాధ్యాయుల సృజనాత్మకతను దెబ్బతీస్తోందని విమర్శించారు. 10వ తరగతికి స్లిప్ టెస్టులు నిర్వహించి మరుసటి రోజే మార్కులను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించడం ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందన్నారు. సెలవు దినాల్లో కూడా పాఠశాలలకు వచ్చి టెన్త్ క్లాస్ తరగతులు తీసుకోవాలని ఆదేశించడం వల్ల ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయులందరూ ఒకే విధంగా ఉండరని, వారి అంతర్గత నైపుణ్యాల మేరకు బోధన జరిగితేనే విద్యార్థులు స్వేచ్ఛగా, సమర్థంగా చదువులో రాణిస్తారని పేర్కొన్నారు. అందువల్ల బోధనలో ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. అలాగే 12వ పీఆర్‌సీ 2023 జూలై నుంచి అమలు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం ఈ అంశంపై నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలలో కేవలం ఒక డీఏ మాత్రమే ఇవ్వడం సరిపోదని, పెండింగ్ డీఏలు అన్నింటిని చెల్లించి సకాలంలో డీఏలు ఇచ్చే సంప్రదాయాన్ని తిరిగి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో చక్రాయపేట మండలానికి బీటీయూ ఏపీ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వి. వెంకటేశ్వర్లు (స్కూల్ అసిస్టెంట్–బయాలజికల్ సైన్స్), ప్రధాన కార్యదర్శిగా టి.వి.సి. మనోహర్ (ఎస్‌జీటీ), కోశాధికారిగా పి. మురళి (పాఠశాల సహాయకుడు తెలుగు) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, విద్యాభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. సుదర్శన్ బాబు, వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షుడు ఎం. గంగరాజు, కార్యనిర్వాహక సభ్యులు కె. జయరాముడు, టి. మనోహర్, పి. మురళి తదితరులు పాల్గొన్నారు.

# అనుకోని మృతిలో మానవత్వం చాటుకున్న - పోలీసులు

## వృద్ధురాలి గుర్తింపు చేసి కుటుంబానికి అప్పగింపు త్రీటౌన్ సీఐ రామాంజనేయులు..



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : పట్టణంలోని గాంధీ రోడ్డులో మంగళవారం ఒక విషాద ఘటన చోటుచేసుకుంది, ఏదో పనిమీద ఇంటి నుంచి బయటకు వచ్చిన ఓ వృద్ధురాలు అనుకోకుండా గాంధీ రోడ్డు ప్రాంతంలో మంగళవారం మృతి చెందింది, ఆ వృద్ధురాలు ఎవరు, ఎలా మృతి చెందిందనే విషయం తెలియక స్థానికులు కొంతసేపు అయోమయానికి గురయ్యారు, ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి ప్రొద్దుటూరు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రామాంజనేయులు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న వెంటనే త్రీటౌన్ సీఐ తక్షణమే స్పందించి తన సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించారు, సీఐ ఆదేశాల మేరకు అక్కడికి చేరుకున్న ఏఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది మృతి చెందిన వృద్ధురాలి వివరాలను సేకరించి, స్థానికుల సహకారంతో ఆమె గుర్తింపును నిర్ధారించారు, అనంతరం ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులను గుర్తించి, మృతదేహాన్ని వారికి అప్పగించారు, ఈ మొత్తం ప్రక్రియను అత్యంత మానవత్వంతో, బాధ్యతాయుతంగా పోలీసులు నిర్వహించారు, అనుకోని పరిస్థితుల్లో మృతి చెందిన వృద్ధురాలికి న్యాయం చేకూరేలా వ్యవహరించిన త్రీటౌన్ పోలీసుల తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన సీఐ మరియు ఆయన ఆధ్వర్యంలో పనిచేసిన పోలీస్ సిబ్బందిని ప్రజలు ప్రశంసిస్తున్నారు, శభాష్ పోలీస్ అంటూ ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి, కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన ఈ ఘటనలో పోలీసులు చూపిన మానవత్వం, చురుకైన స్పందన ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు, ప్రజల భద్రతతో పాటు ఇలాంటి సంఘటనల్లో మానవీయ కోణాన్ని ముందుకు తీసుకొచ్చిన త్రీటౌన్ సీఐకి ప్రత్యేక అభినందనలు అందుతున్నాయి.

# వైద్య విద్య సంస్థల క్యాలెండర్ ఆవిష్కరణ



**కడప మేజర్‌న్యూస్ :** జెఫన్యా వైద్య విద్యాసంస్థల క్యాలెండర్ ను సోనియా నర్సింగ్ కళాశాల చైర్మన్ భావనాశి శివ ప్రసాద్ ఆవిష్కరించారు. మంగళవారం కడపలోని సోనియా నర్సింగ్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో శివప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో నర్సింగ్ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఉందని చిన్న పల్లెటూరు నుంచి నగరం వరకు వైద్య వృత్తిలో ఉన్న అందరికీ ఎన్నో అవకాశాలు ఉంటాయన్నారు. భవిష్యత్తు అంతా వైద్యవృత్తిదేనని స్పష్టం చేశారు.వచ్చే ఏడాది విద్యార్థులు అందరికీ శుభం జరగాలని విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు. గ్రామీణ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలని సంకల్పంతో జెఫన్య విద్యాసంస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది భవనాసి శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ వై భార్గవి, లైబ్రరీ రమణయ్య, కళాశాల సిబ్బంది కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం గ్రామపంచాయతీ పై భారం



కలసపాడు మేజర్‌న్యూస్ కలసపాడు మండలం తెల్లపాడు గ్రామంలో ఉండే ప్లాంట్ విషయంలో విద్యుత్ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ గ్రామపంచాయతీ నిధులపై భారం తెస్తున్నారని మాజీ సర్పంచ్ రమణారెడ్డి ఆరోపించారు. ఎన్టీఆర్ సుజల ప్రవంతి ఆర్వో ప్లాంట్ ను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి గ్రామపంచాయతీ నిధులతో గాని ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయడం లేదని ప్రభుత్వాధికారులు నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేసి ప్రైవేట్ వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ఆర్వో ప్లాంట్ ను నిర్వహిస్తున్నప్పుడు గ్రామపంచాయతీ నుండి విద్యుత్ బిల్లు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. ఈ ప్లాంట్ ను వ్యక్తిగతంగా స్వాధీనం చేసుకున్న వెంటనే గ్రామపంచాయతీ ప్రజల కోసం రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వీటికి సంబంధించి ఒక్కరోజు విద్యుత్ చెల్లింపు ఆలస్యమైన విద్యుత్ తొలగిస్తున్నారని ఆయన మండిపడ్డారు.. విద్యుత్ అధికారులు ఎందుకు ఈ విధంగా చేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందిస్తున్న మంచినీటిపై కూడా రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు.. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశామన్న ఆర్ఓ ప్లాంట్ కు ప్రత్యేక విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు.. ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నప్పుడు 18 నెలలుగా గ్రామపంచాయతీ ఎందుకు భారం మోయాలన్నారు. సుమారు 18 నెలలుగా అక్రమంగా వినియోగిస్తున్న పంచాయతీ మీటర్ ను తొలగించి సొంతంగా కొత్త డీడీ తీసి విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అలా జరగని పక్షంలో జిల్లా కలెక్టర్ ను ఆశ్రయిస్తామన్నారు.

## సింహద్వార దర్శనం ఇచ్చిన వీరబ్రహ్మేంద్రస్వామి

### పులకించిన భక్తులు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని బ్రహ్మం గారు గోవిందమాంబ సమేతంగా భక్తులకు సింహద్వార దర్శనం ఇచ్చారు పాతకాలం నుంచి దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఊరేగింపుగా ఈశ్వరీ దేవి మఠం వద్దకు వచ్చిన గోవిందమాంబ సమేత అంతకుముందు మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి దత్త వీరభద్ర స్వామి వీరంభట్లయ్య మఠం సిబ్బంది భక్తులకు ఏర్పాటు చేశారు. అనంతరం ఈశ్వరి ఆలయం వద్దకు వచ్చిన గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాములను ఈశ్వరి దేవి మఠం శివకుమార్ స్వామి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏకాదను నిర్వహించారు.

# కళ్యాణం....కమనీయం



**పులివెందుల మేజర్‌న్యూస్:**ముక్కోటి ఏకాదశి సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెళ్ళ గ్రామం సమీపంలో వెలసిన శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి సమేత కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకలలో గ్రామస్తులు పాల్గొని ఆలయ అర్చకులు చెప్పే స్వామి వారి కళ్యాణ చరిత్రను తిలకించారు. పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె కొత్తపల్లి కన్నంపల్లి తుమ్మలపల్లి రాగిమని పల్లి అచ్చి వెల్లి గ్రామాలలోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శించుకునేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో బార్లు తిరారు. భక్తులు వచ్చే ఆలయాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## వైభవంగా ముగిసిన నరసింహస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం

### ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం వల్లేర వారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనము స్వామి వారికి జిలేబి, అత్తారాలు, పలుస్వీట్లతో ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మ వారు వచ్చిన భక్తులకు దర్శనం ఇచ్చారు తదుపరి స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం ఈ కార్యక్రమం కి నియోజకవర్గం నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తిరు కళ్యాణమును తిలకించారు,కళ్యాణ అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు,కళ్యాణం కైంకర్యం నిర్వహించిన వారు మడకల వారి పల్లె గ్రామానికి చెందిన కొండ్రెడ్డి సుబ్బారెడ్డి ధర్మపత్ని అరుణ వీరి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించినవారు క్రీ॥శే "బెల్లం రామిరెడ్డి ధర్మపత్ని సుబ్బమ్మ వీరి కుటుంబ సభ్యులు స్వామి వారి కళ్యాణం తిలకించుటకు బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి పలువురు ప్రముఖ డాక్టర్లు జివికి హాస్పిటల్ అధినేత డాక్టర్ గోపాలకృష్ణయ్య గారు లక్ష్మీదేవి హాస్పిటల్ అధినేత డాక్టర్ రాంప్రతాపరెడ్డి ధర్మపత్ని డాక్టర్ లక్ష్మీదేవి మరియు పలువరు వ్యాపారవేత్తలు,రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## దువ్వూరు మండలంలో ఉత్తర ద్వార దర్శనం

**– తెల్లవారుజాము నుంచి భక్తులు దేవాలయాలకు**

**– ముక్కోటి ఏకాదశి సందర్భంగా గుడిపాడు లో శ్రీ వెంకటేశ్వర స్వామి స్వామి కళ్యాణం**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానము నందు,పాత దువ్వూరులోని శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం నందు, పెద్ద జొన్నవరం గ్రామంలోని శ్రీరామ దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరటం విశేషం. ఈ సందర్భంగా గుడిపాడులో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీస్వామి కళ్యాణం రమణీయంగా భక్తులకు కనువిందు చేయటం విశేషం. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఉత్తర ద్వార దర్శనం ప్రాముఖ్యత గురించి భక్తులకు వివరిస్తూ, వైకుంఠ ఏకాదశి ధనుర్మాసంలో వచ్చే అత్యంత పవిత్రమైన రోజని ఇది 24 ఏకాదశులలోకెల్లా విశిష్టమైనదని, వైకుంఠ ఏకాదశి రోజు మూడు కోట్ల దేవతలు భూమి పైకి వచ్చి విష్ణువును స్తుతిస్తారని అందుకే ఈరోజును ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారని పేర్కొన్నారు.సంక్షిప్తంగా ఈ రోజున ఉత్తర ద్వారం ద్వారా విష్ణువును దర్శించుకోవడం, ఉపవాసం ఉండటం. విష్ణు సహస్రనామ పారాయణ చేయటం ద్వారా మోక్షం లభిస్తుందని పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసమని తెలిపారు. అన్ని దేవాలయం నందు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వజ్ర కవచ గోవిందుడిగా భక్తులకు దర్శనం

### అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామికి విశేష పూజలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీవృషభాచలేశ్వర స్వామి, వజ్ర కవచ గోవిందుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అర్చకుడు హరి ప్రవీణ్ నేతృత్వంలో స్వామికి అభిషేకం, నక్షత్ర హారతులు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు వైకుంఠ ద్వారంతో దర్శన భాగ్యం కల్పించారు. పలువురు ప్రముఖులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ హనుమంతరావు, పాలక మండలి ఛైర్మన్ పివి రమణ, సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు, జాగ్రత్తలు

### వ్యవసాయ సహాయక సంచాలకులు ఏవి నరసింహారెడ్డి




**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెద్దచెప్పలి దేవరాజు పల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. పంట మార్పిడి తప్పకుండా చేసినట్లయితే మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి రైతులను ఉద్దేశించి తెలియజేయడం జరిగింది. క్షేత్రస్థాయిలో జొన్న మొక్కజొన్న వేరుశనగ వంటి పంటలను పరిశీలించి రబీ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులను ఉద్దేశించి తెలియజేశారు. మేలు జాతి, అధిక దిగుబడి నిచ్చే విత్తనాల ఎంపిక, ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ చర్యలు తగిన సమయంలో తీసుకున్నప్పుడు అధిక దిగుబడిని సాధించవచ్చు అని తెలియజేశారు. భూమి సారాన్ని పెంచుటకు సేంద్రీయ మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు తప్పక పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు మల్బరీ సాగును గూర్చి పవన్ టి ఏ సెరికల్చర్ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , గ్రామ వ్యవసాయ సహాయకురాలు సురేఖ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోనీ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### బండలాగుడు పోటీలను ప్రారంభించిన కడప ఎంపీ



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల మండల పరిధిలోని పలు గ్రామాలలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా. నిర్వహించారు ముక్కోటి ఏకాదశి సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల గ్రామ సమీపంలో వెలసిన వెంకటేశ్వర స్వామి పద్మావతి సమేత ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఆలయ నిర్వాహకులు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

వేడుకలకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హాజరు కావడంతో పులివెందుల గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి గోపాల్ రెడ్డి రఘునాథ్ రెడ్డి సుదర్శన్ రెడ్డి కటిక రెడ్డి గోపాల్ రెడ్డి ఏ శ్రీనివాసులురెడ్డి తులసి రామ్ రెడ్డి జనార్దన్ రెడ్డి గంగన్నలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండలాగుడు పోటీలను టెంకాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఆయా ప్రాంతాల నుంచి సుమారు 15 జతల ఎద్దుల పోటీల్లో పాల్గొన్నాయి.

గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 50000 రెండో బహుమతి 40000 మూడో బహుమతి 30000 నాలుగో బహుమతి పదివేలను విజేతలకు అందజేశారు. ఎద్దుల పోటీలను తిలకించేందుకు పులివెందుల ప్రాంతంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు ఉలిమెళ్ళ గ్రామస్తులు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు భక్తులకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## సేవా గుణమే మానవత్వానికి ప్రతీక - మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అమ్మ నాన్న వృద్ధాశ్రమం నందు బింగిమల్ల ఈశ్వరమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో వృద్ధాశ్రమం నిర్వాహకులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ ప్రసన్న కుమార్,సుమన్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కు పంపిణీ ..!

**మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**



బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ మండలం చింతలచెరువు పంచాయితీ శివరామ నగర్ కు చెందిన మజ్జారి వెంకటరామయ్యకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ 95 వేల518 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక టిడిపి కార్యాలయం నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గంలోని పేదలకు మెరుగైన వైద్యం అందుతోందని, ఈ నిధి ఎంతోమందికి భరోసానిస్తుందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల అధ్యక్షులు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి గారు, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## దువ్వూరు మండలంలో నేడు 7140 మందికి పింఛన్లు పంపిణీ

**- 3 కోట్ల4 లక్షల80వేల రూపాయలు**

**- ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి**



దువ్వూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకరోజు పింఛన్లు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు.

నేడు దువ్వూరు మండలంలో 7140 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దువ్వూరు మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు 7140మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మూడు కోట్ల 4 లక్షల 80 వేల రూపాయలు పంపిణీ చేసున్నట్లు ఎంపీడీవో తెలిపారు. 134 మంది సచివాలయ సిబ్బందితో నేడుబుధవారం ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలో పింఛన్దారులు ఇంటి వద్దనే ఉండి నిజం తీసుకోవలసినదిగా ఎంపీడీవో సూచించారు.

# తీవ్ర పరిపాలనా నిర్లక్ష్యం ... ఎమ్మెల్సీ అసంతృప్తి

**- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టీకరణ**



చక్రాయపేట మేజర్‌న్యూస్: స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పరిపాలనా తీవ్ర నిర్లక్ష్యంపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం 4.50 గంటలకే కార్యలయం తాళం వేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో తాళం వేసిన ఆ ప్రభుత్వ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ స్వయంగా తెరిపించారు. అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారుల హాజరు నమోదు పట్టికను పరిశీలించారు. విధి నిర్వహణలో బాధ్యత రాహిత్యం, సమయపాలన లోపం కనిపిస్తోందని మండిపడ్డారు. అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి పాటించాలని, ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులదే అని స్పష్టం చేశారు. బాధ్యత రాహిత్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు ఎమ్మెల్సీ ఆదేశించారు.

## పారిశుధ్య కార్మికులకు, నగరదీపికలకు వేతనాలు చెల్లించకుంటే ఎలా

**మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి..**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పారిశుధ్య కార్మికులకు, నగరదీపికలకు వేతనాలు చెల్లించకుంటే వారి జీవనం ఎలా సాగుతుందని కూటమి ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో దాదాపు గత 5 నెలలుగా 95 మంది పారిశుధ్య కార్మికులకు, 25 మంది నగర దీపికలకు కూటమి ప్రభుత్వం వేతనాలు అందించని కారణంగా ఆయన స్వయంగా 10 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, వస్త్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ పేదవారైన ఈ కార్మికులు చాలీచాలని 12000 రూపాయల వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకొని వస్తుంటే ఆ జీతాలు కూడా 5 నెలల నుండి అందించకపోవడం దారుణమన్నారు. క్రిస్మస్ సందర్భంగా వారు ఈ విషయమై ధర్నా చేసినా స్థానిక ఎమ్మెల్యే, కమిషనర్ స్పందించలేదని, తమ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ప్రశ్మించినా స్పందన లేదని, దీంతో తానే వారికి సహాయం అందించానని వివరించారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, కమిషనర్ స్పందించి వారికి బకాయిలు వున్న వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము నిరసన, మరో సారి దాతృత్వ ప్రదర్శన చేయక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, మండల వైసీపీ బిసి సెల్ ఉపాధ్యక్షులు నల్లదేశి జంగమయ్య, శ్రేణులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

**11 ఏళ్ల మైనర్ ఆటో డ్రైవింగ్‌పై కౌన్సిలింగ్ - చట్టపరమైన అవగాహన తల్లిదండ్రులకు - ఎస్సై శివనాగిరెడ్డి సూచన**




**వల్లూరు మేజర్‌న్యూస్ :** చిన్నపిల్లలకు ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇవ్వడం చట్టపరమైన నేరమని వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి తెలిపారు, వల్లూరు నుంచి కడప వైపు వెళ్లే మార్గంలో 11 ఏళ్ల మైనర్ బాలుడు ఆటో నడుపుతుండగా, అతని తండ్రి జగన్మోహన్ రెడ్డి పక్కన కూర్చొని ఉన్న విషయాన్ని గమనించిన వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి వారిని పిలిపించరు, ఈ సందర్భంగా బాలుడికి, తండ్రికి కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్సై, మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయాలు సంభవించే అవకాశం ఉందని, ఇది మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం నేరమని వివరించారు, ఈ ఘటనలో మోటార్ వెహికల్ చట్టంలోని సెక్షన్ 180, 181 కింద తండ్రిపై జరిమానా విధించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు, అవగాహన లేని వయసులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, తల్లిదండ్రుల నిర్లక్ష్యం కూడా చట్టపరమైన బాధ్యతకు లోబడి ఉంటుందని ఎస్సై తెలిపారు, ప్రభుత్వ నిబంధనలను ఎవరూ ఉల్లంఘించకూడదని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి తల్లిదండ్రుడు బాధ్యతగా వ్యవహరించాలని మానవత్వంతో కోరారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి - రూ.2 లక్షల భీమా చెక్కు అందజేత

**పీఎంఎస్‌బీవై పథకం ద్వారా ఆర్థిక భద్రత - ఏపీజీబీ మేనేజర్ చైతన్య**




వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తప్పెట్ల గ్రామం పుల్లారెడ్డిపేటకు చెందిన బూచుపల్లి భాస్కర్ రెడ్డి ఇటీవల కడప ఎయిర్‌పోర్ట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే, మృతుడు బూచుపల్లి భాస్కర్ రెడ్డి కమలాపురం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (క్రాస్ రోడ్ బ్రాంచ్) నందు బ్యాంకు ఖాతా కలిగి ఉండడంతో పాటు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన (పిఎంఎస్ బివై) పథకంలో సభ్యుడిగా ఉన్నారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జి. చైతన్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి, భాస్కర్ రెడ్డి భార్య అయిన బూచుపల్లి చెన్నకుమారికి రూ.2 లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేశారు, ఈ సందర్భంగా మేనేజర్ చైతన్య మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు ఎప్పుడు ఎవరికైనా సంభవించే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంలో ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు, బ్యాంకు ఖాతాదారుడైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరి తక్కువ ప్రీమియంతో భవిష్యత్తు భద్రతను పొందాలని సూచించారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు రక్షణగా నిలుస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో విడ్స్ సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్ ఓబులేసు, ధనంజనేయులు తో పాటు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు..

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా వాసవీ మాతకు విశేష పూజలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదినం సంధర్భంగా మంగళవారం ఉదయం 5 గంటల నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానము (అమ్మవారిశాల) నందు శ్రీ వాసవి మాతకు కుంకుమార్చన, దీపాలంకరణ సేవ మరియు కాగడా హారతులు, మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం మహిళలు వాసవిమాత పాటలు పాడారు. ఈ కార్యక్రమం నందు భక్తాదులు విరివిగా పాల్గొని శ్రీ లక్ష్మి నారాయణుల వైకుంఠ ద్వార దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రాంమ్మోహన్రావు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెంకొండు ప్రతాప్, కోశాధికారి జాలాది పరమేష్, కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించి భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షణ చేపటారు.

# మహిళ అదృశ్యం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మైల పల్లె బాల కాశమ్మ, వయసు 20, సం ఆదివారం అనగా 28 వ తేదీ ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుంచి వెల్లినట్లు తన భర్త చుట్టుపక్కల మరియు వారి బంధువుల ఇళ్లల్లో విచారించుకొని ఇంటికి రాకపోయేసరికి పై విషయంపై మంగళవారం కలసపాడు పోలీస్ స్టేషన్ లో భర్త సురేషు ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ తెలిపారు

# పైడికాలువలో పీ-4 సర్వేలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు

## మెడికల్ క్యాంపును పరిశీలించిన - కడప ఆర్డీవో జాన్ ఇర్విన్



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పైడికాలువ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ-4 సర్వేలో భాగంగా మంగళవారం ఉదయం ఉచిత మెడికల్ క్యాంపును అధికారులు నిర్వహించారు, ఈ మెడికల్ క్యాంపుకు కడప రిమ్స్, ఫాతిమా హాస్పిటల్‌కు చెందిన వైద్య బృందం హాజరై గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందజేశారు, ఈ కార్యక్రమాన్ని కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ మరియు వల్లూరు తహసీల్దార్ శ్రీవాణి కలిసి సందర్శించి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ప్రభుత్వం పీ-4 సర్వే ద్వారా గ్రామస్థాయిలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను గుర్తించి, అవసరమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ మెడికల్ క్యాంపులో వల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య, ఆకుల శ్రీనివాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రొద్దుటూరు లో వైభవంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం తెల్లవారు జామునుండే వైష్ణవాలయాలు గోవింద నామ స్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుండే పెద్ద ఎత్తున భక్తులు క్యూ లైన్లలో వేచి వుండి దేవదేవుని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బొల్లవరం శ్రీదేవీ భూదేవీ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పాత మార్కెట్ లోని శ్రీ మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి వారి ఆలయం, లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం, మెయిన్ బజార్ లో వున్న వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవీ ఆలయంలోని ఆత్మారామ స్వామి ఆలయం, శివాలయం వద్ద వున్న శ్రీకృష్ణాలయంలో, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి దేవాలయ సముదాయంలో సత్యనారాయణ స్వామి, నృసింహ స్వామి వారికి, పాండురంగ స్వామి ఆలయాలలో, అన్ని రామాలయాలలో ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, తులసీమాల అలంకరణ, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్ల ను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అభయ వరద రామచంద్ర స్వామి ఆలయంలో పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలోని అభయవరద రామచంద్ర స్వామికి మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈఓ వెంకటసుబ్బయ్య, పాలకమండలి చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు తెల్లవారుజాము నుండి శ్రీ అభయ వరద సీతారామ చంద్ర స్వామి వారికి విశేష అభిషేకాలు, విశేష అలంకరణలు, విశేష పూజలు, ఆలయం లోపల మిరవని చేసి ఉత్తర ద్వారంలో స్వామి వారి దర్శనం భక్తులకు కల్పించారు. సాయంత్రం కోలాట నృత్యం, మంగళ వాధ్యాలు, వేద మంత్రాల నడుమ నాలుగు తిరుమాడ వీధులలో శ్రీ అభయ వరద సీతారామ చంద్ర స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మైదుకూరులో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



మైదుకూరు మేజర్‌న్యూస్: వైకుంఠం నుంచి శ్రీమహావిష్ణువు భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడని, ఉత్తరద్వారం గుండా వెళ్ళిన వారికి మోక్షం లభిస్తుందని విశ్వాసం. ఈరోజు 3 కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రమైన రోజు కాబట్టి, మోక్షం కోసం ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ రోజున శ్రీమహావిష్ణువు భూలోకానికి దిగివస్తాడని నమ్మకం. ఈ రోజునే మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి భగవద్గీతను ఉపదేశించాడని, హాలాహలం, అమృతం పుట్టాయని పురాణాలు చెబుతున్నాయి. మైదుకూరులో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా స్థానిక విష్ణు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ఉత్తరద్వార దర్శనం జరిగాయి. భక్తులు ఉపవాసం ఉండి, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. మైదుకూరులోని లక్ష్మీ మాధవ ఆంజనేయ భీమేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారా పూజా కార్యక్రమం, తీర్థప్రసాదాలు లోకేష్, మాధవాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు చైర్మన్ బెల్లం సుబ్బరాయుడు మాజీ చైర్మన్ రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగాయి. తిరుమల నాథ స్వామి ఆలయంలో: పూర్వం శ్రీకృష్ణదేవరాయలు కాలం నాటి అతి పురాతనమైన దేవస్థానం. ఇచ్చట స్వామి వారు కూర్మము పై శంకు, చక్ర గద, కటి హస్తాలతో వెలిసియున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక కలియుగ శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. భక్తులు ఉత్తర ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు పూజారి నాగరాజు శర్మ పూజా కార్యక్రమాలు, స్వామివారి కల్యాణం, అభిషేకం నిర్వహించారు. ధర్మకర్త మూలె హజరత్ రెడ్డి ఆధ్వర్యంలో కోలాటం, అన్నదాన కార్యక్రమం జరిగాయి.

# వైకుంఠ ఏకాదశి కి వివిపి లకు రెడ్ కార్పెట్.. సామాన్య భక్తులకు గంటల తరబడి నిరీక్షణ..!

## నాయకులు వచ్చారంటే స్వామి వారి దగ్గరికి ప్రత్యేక ప్రవేశం సన్మానాలతోనే సరి..

## భక్తుల ఇబ్బందులను గాలికి వదిలేసిన ఆలయాల చైర్మన్లు..



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలో ముక్కోటి పర్వదినం సందర్భంగా సామాన్యులకు స్వామివారి దర్శనం చేసుకునేందుకు క్యూలైన్లలో గంటల తరబడి చంటి బిడ్డల తల్లిదండ్రులు వృద్ధులు సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వివరాల్లోకెళితే బద్వేల్ మండలం లక్ష్మీ పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని వైకుంఠ పర్వదినాన వేలాదిమంది స్వామివారిని దర్శించుకునేందుకు దేవస్థానానికి చేరుకుంటారు ఆలయ దేవస్థాన అధికారులు అదేవిధంగా ఆలయ చైర్మన్ సామాన్య భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం సులువుగా దర్శించుకునేలా క్యూ లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. ప్రస్తుత అధికార పార్టీ చెందిన నాయకులు వచ్చిన తడవే ప్రత్యేక ప్రవేశ ద్వారము గుండా స్వామివారి సన్నిధి లోపల ప్రత్యేకంగా వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం అదేవిధంగా వారిని సేలవాలతో దండలతో ఆలయ ప్రాంగణంలోని సన్మానాలు చేయడంతో అదృశ్యాలు చూసిన సామాన్య భక్తులు విమర్శించుకున్నారు. ఎక్కువ శాతం సామాన్య భక్తుల కన్నా విఐపి కలిగిన ప్రముఖులకే ప్రాధాన్యత ఇచ్చి సామాన్య భక్తులు పడుతున్న ఇబ్బందులను దేవస్థానం ఈవో గాని సిబ్బంది గాని అదేవిధంగా ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు పట్టించుకోకపోవడం చాలా దారుణం అని పలువురు విమర్శించారు. పర్వదినాలలో తప్ప దేవస్థాన సిబ్బంది కనుచూపుమేరకు కూడా దేవస్థానంలో జరిగే కైంకర్యాల గురించి గానీ పూజల గురించి గానీ పట్టించుకోరని పర్వదినాల సందర్భంగా వచ్చి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల వద్ద టికెట్ రూపాల లక్షలాది రూపాయలు చేయడం పర్వదినం అయిపోయిన తర్వాత ఆ దేవస్థానాన్ని ఆలనా పాలన పట్టించు కోకపోవడం దారుణమని పలువురు భక్తులు తెలిపారు. రానున్న రోజులలో అయినా పర్వదినల సందర్భంగా సామాన్య భక్తులకే స్వామివారి దర్శనం త్వరగా ఏర్పాట్లు చేయాలని పలువురు ఈ సందర్భంగా తెలిపారు..

# టిడ్కో పనులను వేగవంతంగా పూర్తి చేయండి

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్, టిడ్కో, హార్టికల్చర్, మెప్మా విభాగాల అధికారులతో టిడ్కో భవనాల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడ్కో విభాగం చేపట్టిన గృహ నిర్మాణ పనుల స్థితిగతులను సమగ్రంగా సమీక్షించారు. జనవరి 3 తేదీ లోపు టిడ్కో విభాగం పరిధిలోని అన్ని గృహాల పనులను శరవేగంగా పూర్తి చేసి పూర్తిచేసి, వాటిని ఇంజనీరింగ్ అధికారులకు అప్పచెప్పాలని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో పనులు చేపట్టంలో నిర్లక్ష్యం చేయవద్దని ఆయన అన్నారు. అనుకున్న సమయానికల్లా లబ్ధిదారులకు అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్సీ చెన్నకేశవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విజయ్ కుమార్ రెడ్డి, జి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

